
# నవభూమి



## జిల్లా అనుబంధం

07 ఆగస్టు,2025 గురువారం పేజీలు:9

www.epaper.navabhoomi.in





## తెలంగాణ రాష్ట్రసాధనలో కీలకం

# కొత్తపల్లి జయశంకర్

### ❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సిలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని



చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి,డి సి ఓ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని శ్రీ చైతన్య

# స్కూల్ సీజ్

### ❑ డీఈఓ అదేశాల మేరకు సీజ్ చేసిన చుంచుపల్లి ఎంఈఓ బాలాజీ





**చుంచుపల్లి ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలను ఎట్టకేలకు చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. మండలంలోని నందా తండా పంచాయతీలో గత మూడేళ్ళుగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు కొనసాగుతున్న ఆ పాఠాశాలకు గతంలో పలుమార్లు నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. ఈ క్రమంలో నూతనంగా డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఆ పాఠశాలకు చేరుకొని అనుమతులు లేవని నిర్ధారించుకొని సీజ్ చేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం నీరజ, సీఆర్పీ లతో కలిసి వెళ్లి సీజ్ చేసినట్లు చుంచుపల్లి ఏంఈవో బాలాజీ తెలిపారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులను కొత్తగూడెం పట్టణంలోని వేరే బ్రాంచ్ కి పాఠశాల బస్సుల్లో తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అనుమతులు తీసుకోకుండా ఇంతకాలం ఏ విధంగా పాఠశాలను కొనసాగించారని మండిపడ్డారు. తమ చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని లబోదిబోమన్నారు. అత్యధిక ప్రమాణాలు కల్పిస్తామంటూ అడ్మిషన్లు సమయంలో చెప్పే పాఠశాల యాజమాన్యం, సిబ్బంది కనీస వసతులు లేకుండా, ప్రభుత్వ అనుమతులు పొందకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం విచారకరం.

## మణుగూరు సిపిఐ నేత

# బొల్లోజు అయోధ్య మృతి

### ❑ సూర్యాపేట వద్ద రోడ్డు ప్రమాదం..డ్రైవర్‌కు గాయాలు

### ❑ ముందుగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం



**మణుగూరు ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సిపిఐ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, మణుగూరు ఏరియాలో ఆ పార్టీ డైనమిక్ లీడర్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. బుధవారం ఉదయం సూర్యాపేటలోని తన కూతురు ఇంటివద్ద నుంచి హైద్రాబాద్ బయలుదేరారు. అంతకు ముందు రోజు రాత్రి ఆయన మణుగూరు నుంచి సూర్యాపేటలోని తన కూతురు ఇంటి వద్ద రాత్రి బస చేసి ఉదయం 5 గంటల ప్రాంతంలో హైద్రాబాద్ బయలు దేరారు. బయలుదేరిన కొద్ది సేపటికే సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందారు. ఆ సమయంలో తనతో పాటు కారులో డ్రైవర్ మాత్రమే ఉన్నారు. ముందుగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో కారు లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అయోధ్య అక్కడికక్కడే మరణించగా, డ్రైవర్ కు గాయాలైయ్యాయి. ఆయన భౌతిక ఖాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్ ప్రజల దర్శనార్థం కొద్దిసేపు ఉంచి, అక్కడ నుంచి కొత్తగూడెంలో సిపిఐ కార్యాలయంలో కొద్దీ సేపు ఉంచిన అనంతరం మణుగూరు తరలించారు. మణుగూరులో అంత్యక్రియలు జరిగాయి. బొల్లోజు అయోధ్య సిపిఐ జిల్లా నేతల్లో కీలక నేతగా ఉన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి తోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో ఆయన పాల్గొన్నారు. రైతు కూలీలు, రైతుల, కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన అయోధ్య మణుగూరు జడ్పీటీసీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ కు వైస్ చైర్మన్ గా పనిచేశారు. మణుగూరు, పినపాక ప్రాంతాల్లో పార్టీని అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర చెప్పొకోదగ్గది. అయోధ్య రోడ్డు ప్రమాదంలో మరణించారన్న వార్త సిపిఐ శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన కార్యక్రమాలను రద్దు చేసుకొని అయోధ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు దండి సురేష్, సాబీర్ పాషాలు అయోధ్య మరణంపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎరుపెక్కిన మణుగూరు: అయోధ్య అంతిమయాత్రకు మణుగూరు లో జనం పోటెత్తారు. అడుగడుగునా నీరాజనం పట్టారు. కన్నీళ్లతో నివాళి అర్పించారు. ప్రియతమ నేతను కడసారి చూ సేందుకు జనం బారులు తీరారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**టేకులపల్లి ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి :** పక్కాగా అందిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిని టేకులపల్లి పోలీసులు బుధవారం పట్టుకున్నారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు, టేకులపల్లి మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామం చివరిలో ఉన్న మామిడి తోటలో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు దాడి చేయగా లచ్చగూడెం గ్రామానికి చెందిన చీమల ప్రసాద్, దొడ్డ రాజేష్, కాలం భాను ప్రకాష్, దొడ్డ వసంతరావు అదేవిధంగా కిష్టారం గ్రామానికి చెందిన వేప హనుమంతురావులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల రాకను పసిగట్టిన పాయం సత్యం, దొడ్డ ముక్తేష్, జబ్బా కళ్యాణ్ అనే వ్యక్తులు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. సంఘటన స్థలం నుండి 3,200 నగదు ఐదు సెల్ ఫోన్లు, నాలుగు మోటర్ సైకిళ్లను సీజ్ చేశారు. కాగా మొత్తం ఎనిమిది మంది వ్యక్తులపైన కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు.

# జిల్లా విద్యాశాఖకు కలెక్టర్ ప్రశంస

**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి జిల్లా బ్యూరో:** భారత ప్రభుత్వం వారి నీతి ఆయోగ్ సంస్థ ద్వారా ఆస్పిరేషనల్ డిస్టిక్స్ మరియు ఆస్పిరేషనల్ బ్లాక్స్ లలో జూలై 2024 నుండి జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిర్దేశిత ఇండికేటర్స్ లో 100 శాతం ప్రగతి సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి ఆగస్టు ఒకటవ తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా అవార్డు అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఈ అవార్డును అందుకున్న సందర్భంగా దీనికోసం కృషిచేసిన జిల్లా అధికారులను సన్మానించే కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖకు చెందిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా కోఆర్డినేటర్లు నాగరాజ శేఖర్, సతీష్ కుమార్, ఎస్ కె సైదులు లను అవార్డులతో సత్కరించడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్స్ మంచి సమన్వయంతో తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించడం ద్వారా జిల్లా విద్యాశాఖ మంచి ఫలితాలను సాధిస్తుంది
















# 1 నుంచి 'మధ్యాహ్న' కార్మికుల సమ్మె, సర్కారు ముందు పది డిమాండ్లు

**హైదరాబాద్, ఆగస్టు 6 నవభూమి :** మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల వేతనం చెల్లిస్తామని, తీరా అధికారంలోకి వచ్చాక దగా చేయడం, 11 నెలలుగా బిల్లులు మంజూరు చేయకపోవడంతో కార్మికులు కదంతొక్కారు. మాకు నెలకు రూ.10 వేలు ఎప్పుడిస్తరని ప్రశ్నించారు. మ్యానిఫెస్టోలో పెట్టిన విషయం మరిచారా..? అంటూ సర్కారును నిలదీశారు. నెలకు రెండు, మూడు వేలతో ఎట్లా పనిచేయాలే అంటూ మండిపడ్డారు. తెచ్చిన అప్పులు, అప్పులకు మిత్తీలు కట్టలేకపోతున్నామని కంటతడిపెట్టారు. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. పలు జిల్లాల నుంచి కార్మికులు భారీగా తరలివచ్చారు. జీతాలు, పెండింగ్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1 నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నట్టు కార్మిక సంఘాలు ప్రకటించాయి. రోడ్డుపై బైటాయించిన కార్మికులను పోలీసులు ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేశారు. ఓ కార్మికురాలు మాట్లాడుతూ.. 'మేం అరవై, డెబ్బయ్ ఏండ్ల వయస్సులోనూ పిల్లలకు వండిపెడుతున్నం. చిన్నపాటి జీవితాలు మావి. 10-11 నెలల నుంచి బిల్లులు రావడంలేదు. సంవత్సరం నుంచి గుడ్ల పైసల్లేవు. అప్పులు తెచ్చి అన్నం పెట్టినం. అప్పులు తీర్చకపోవడంతో మా పిల్లలు మమ్మల్ని ఇండ్లళ్లకు రానిస్తలేరు. ఈ కాంగ్రెసోళ్లను దేనితో కొట్టినా తప్పులేదు. మమ్మల్ని అరెస్టు చేసినా సరే మాకు జీతాలిచ్చే వరకు కదిలేది లేదు' అని వాపోయింది. 'ఎండల, వానల పొగకు ఎన్నోఏండ్లు బాధలు పడ్డాం. ఇంకెంతకాలం పడాలే. రూ.3 వేలు ఇస్తామన్నరు ఇయ్యలేదు. గ్యాస్ కనెక్షన్లు ఇస్తామన్నరు ఇవ్వలేదు. అన్నంలో ఒక పురుగు వస్తే పిల్లలు సార్ల దగ్గరిపోయి ఫిర్యాదు చేస్తున్నరు. సార్లు అడుగుడే. ఊరోళ్లు వచ్చి అడుగుడే. మేం ఎంత మందికని సమాధానం చెప్పాలే' అని మరో కార్మికురాలు ఆవేదన వ్యక్తంచేసింది. కార్మికుల అరెస్టు హేయం: జాన్‌వెస్లీ రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్తుండగా వారిని పోలీసులు అరెస్టు చేయడాన్ని సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ తీవ్రంగా ఖండించారు. కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసిన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రమను నిర్బంధించడాన్ని ఆయన తప్పుపట్టారు. కార్మికులకు 10 నెలల వేతన బకాయిలు, ఆరు నెలల కోడిగుడ్ల బకాయిలు వెంటనేచెల్లించాలని డిమాండ్ చేశారు. అప్రమత్తమైన విద్యాశాఖ మధ్యాహ్న భోజన కార్మికుల నిరాహార దీక్షలు, నిరవధిక సమ్మె నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమైంది. మధ్యాహ్న భోజన ఏజెన్సీలతో సమావేశం ఏర్పాటుచేసి, చర్చలు జరపాలని డీఈవోలను ఆదేశించింది. సమ్మె విరమించని పక్షంలో వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ అధికారులను ఆదేశించారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై వెంకటకృష్ణ



**తల్లాడ, నవభూమి, ఆగస్టు 6:** తల్లాడ ప్రధాన కూడలిలో వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ వాహనాల తనిఖీ ప్రక్రియలో భాగంగా నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను దాదాపుగా 51 వాహనాలపైగా సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరుగుతుందని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం అనివార్యం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటకృష్ణ, ట్రైనీ ఎస్సై వెంకటేష్, పోలీసు సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాసరావు, చెన్నారావు నరసింహారావు, నరేష్, రంజిత్, అజారుద్దీన్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన పాయం ప్రమీల



**మణుగూరు ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి అకాల మరణానికి చింతిస్తూ. మణుగూరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వేదికగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఘన నివాళులర్పించిన నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సతీమణి పాయం ప్రమీల. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు

## బిందు పల్లవి ఆసుపత్రిలో డెర్మటాలజీ సేవలు ప్రారంభం

### విద్యార్థులకు 50 శాతం ఆఫర్



**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం బిందపల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో సంతాన సాఫల్య వైద్యురాలు బిందుపల్లవి ఆధ్వర్యంలో డెర్మటాలజీ విభాగం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు పల్లవి మాట్లాడుతూ విద్యార్థులకు 50 శాతం ఆఫర్ తో హెయిర్ ఫేస్ ఆధునికమైన ట్రీట్మెంట్ చేస్తామన్నారు.

## ఉపాధిహామీ చట్టంకోసం

# పోరాటాలు నిర్వహించాలి

■ చేపలవేట మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి: సిపిఎం



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 6 :** మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బలోపేతం చేసేవిధంగావ్యవసాయ కూలీ లు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని చేపలవేటకు వెళ్లి మృతిచెందినకుటుంబా లకు ఎక్స్ గ్రేషియా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు మెరుగుసత్యనారాయణ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని రామిశెట్టి పుల్లయ్య భవనంనందు వ్యవ సాయ కార్మిక సంఘం నాలుగవ మండల మహాసభనుబుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంగోతు వెంకటేశ్వర్లు, కూడేల్లిసామ్రాజ్యం అధ్యక్షత నిర్వహించా రు.వ్యవసాయ కార్మిక సంఘం జెండాను నాగులవంచ వెంకటరామయ్య ఆవిష్క రించారు.ఈ సందర్భంగా మెరుగు సత్య నారాయణ, ఎర్ర శ్రీనివాసరావులు మాట్లా డుతూ భూమిలేని నిరుపేద కుటుంబా లకు వ్యవసాయ కూలీలకు ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చినతర్వాత విస్మరి చ్చిందని ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. బంజర గ్రామానికి చెందిన గిరిజనలు చేపలవేటకు వెళ్లి మృతి చెందిన మూడు కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించి ఆదుకోవాలని, భీమవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలిపని చేస్తూ పాము కాటుకు గురై మరణించిన మహమ్మద్ ఫాతిమాకు 5 లక్షల రూపాయలు ఆపద్బాంధవు పథకం కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండ ల నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గా గామాసు జోగయ్య నాగులవంచ వెంకటరామయ్య తోపాటు14 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుతేలప్రోలు రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, నాయకులు గొల్లపూడి పెద్దకోటేశ్వరరావు, నల్లబోతు హనుమంత రావు,యువజన సంఘం నాయకులు మద్దాల ప్రభాకర్ రావు,సంధ్యారావు, గౌరాజు రాములు, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య పెసరమల్లి ఈమె లమ్మ పాల్గొన్నారు

## అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బిఆర్ఎస్,

# బిజెపికి మద్దతు తెలపండి: శ్రీధర్ రెడ్డి





**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 6:** అవినీతి కి కంచుకోట కాంగ్రెస్ పార్టీ అని,అవినీతిపై కట్టిన కోట బీఆర్ఎస్ పార్టీ అని ఈ పార్టీల నుండి తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి మద్దతు తెలపాలని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ మహా సంపర్క అభియాన్,ఇంటింటికి భాజపా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండలంలోనిరేమిడిచర్ల గ్రామం లోజిల్లా,మండల బిజెపి నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు.11 సంవత్సరాల బిజెపి పాలనలో భారతదేశ అభివృద్ధికితీసుకున్నచర్యలను వివరించా రు.ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో మార్పు పేరుతో కాంగ్రెస్ తెలంగాణ ప్రజ లను దారుణంగా మోసం చేసిందని,10 సంవత్సరాల టిఆర్ఎస్ అరాచక పాలన కు కొనసాగింపుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.నెరవేర్చనిహామీలు,అవినీతి విధానాలు, అసమర్థత పాలన,అస్తవ్యస్త ఆర్థిక విధానాలు,పేదలు,అణగారిన వర్గా ల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగు తుందని,పెంక నుండి పొయ్యిలోకి నెట్టి వేయబడినట్లు తెలంగాణపరిస్థితి ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాల న ఢిల్లీ కనుసన్నలలో సాగుతూ గ్రామీణ అభివృద్ధినిగాలికి వదిలేసార నివిమర్శిం చారు. స్థానిక సంస్థలను టిఆర్ఎస్ నిర్వీ ర్యం చేసిందని,ధరణి పేరుతో భూకబ్జాలు చేసిందన్నారు.హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దందాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలకుఎన్నికలు జరగకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వంకాలరాసిందని అన్నారు.తమ పదవీకాలంలో సొంతంగా ఖర్చులు చేసిన సర్పంచులు పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ నాయకుల అనుచరులకే పెద్దపీటవేశారన్నారు. మహి ళలకు 2500 ఆర్థిక సహాయం,ఉచిత స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారంకోసం ఆడబిడ్డలుఎదురు చూస్తు న్నారన్నారు.వికసత గ్రామాల్లో బిజెపి వెలుగులు నింపిందని,స~న్న బియ్యం ఉచి తంగా ఇచ్చి1.9 కోట్ల మంది లబ్ధిదారుల ఆకలి తీర్చిందన్నారు. అన్నదాతకు అండ గాపెట్టుబడిసాయం అందించామని, యువత భవిష్యత్తు కోసం ముద్రయోజనద్వారా రుణాలు అందించామని,ఆడబిడ్డకు ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ,తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,కాకతీయ టెక్స్ టైల్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చి నట్లు తెలిపారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా అన్ని ఎన్నికలలో బిజెపిని ఆదరించాలన్నారు. అన్ని ఎన్నికల్లో బిజెపి పార్టీ పోటీ చేసి తెలంగాణలో పార్టీ సత్తా నిరూపిస్తుంద న్నారు.బిజెపిపార్టీ బలపర్చిన అభ్యర్థు లను గెలిపించి మీ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని శ్రీధర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతక్కి నర సింహారావు,మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని కృష్ణారావు,అనుమోలు సురేష్, మండల కార్యదర్శి కత్తి రవి,ఉపాధ్యక్షులు రావిరాల అచ్చారావు, కాలసానిరాంబాబు, కృష్ణారెడ్డి,బూత్ అధ్యక్షులు ధర్మారావు, కృష్ణ కాంత్,మురళి,నాగేశ్వరరావు,అనిల్, పాపట్ల రమేష్, సాంబశివరావు తదితర బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 23, 24 తేదీలలో భద్రాచలంలో బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభలు

- ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు
- సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదానికి ఆహ్వాన సంఘం ఏర్పాటు

**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సెప్టెంబర్ 23, 24 తేదీల్లో భద్రాచలం పట్టణంలో సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల జయప్రదం కోసం భద్రాచలంలోని వర్తక సంఘం భవన్ నందు ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మహాసభలు జయప్రదం కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు మాట్లాడారు. నిర్మాణరంగ కార్మికులు పోరాడి సాధించుకున్న 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని నాయకులు పేర్కొన్నారు. సంక్షేమబోర్డులకు మంగళం పాడెందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకువవచ్చిందని అన్నారు. లేబర్ కోడ్ లలరద్దు కోసం జూలై 9 జరిగిన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం అయిందన్నారు. సంక్షేమ బోర్డులో నిధులు కార్మికుల కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలను పోరాటాల ద్వారా అడ్డుకున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి భవన నిర్మాణ కార్మికుల పోరాటలకు భద్రాచలం పట్టణంపునాదిగా నిలిచిందన్నారు. నిర్మాణరంగం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన, సంక్షేమ బోర్డు రక్షణ,




సంక్షేమ బోర్డు ద్వారాకొత్తసంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తేజ రమేష్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి, శ్రామిక మహిళ కన్వీనర్ జి పద్మ, ఫెడరేషన్ బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఉప్పు తల నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు నరసారెడ్డి, గడ్డం స్వామి, వెంకటరామారావు, బత్తుల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ ప్రముఖులు, కార్మిక నాయకులతో ఆహ్వాన సంఘం ఏర్పాటు. ఆహ్వాన సంఘం చైర్మన్ గా పాకాల దుర్గాప్రసాద్, ఐటీసీ కాంట్రక్టర్ వైస్ చైర్మన్ గా జియస్ శంకర్ రావు, అధ్యక్షులుగా అనుగోజు నర్సింహా చారి, గుమ్మడి నాగరాజు, తాపి మేస్త్రీ, తాపీమేస్త్రీల సంఘం నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా యస్ కె జాకీర్ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా యర్రం శెట్టి వెంకటరామారావు, కోశాధికారిగా యంబినర్సారెడ్డి అర్గనైజింగ్ సెక్రెటరీగా బండారు శరత్ బాబు ఛీఫ్ ప్యాట్రన్స్ గా గుమ్మడి పుల్లయ్య, అమలాపురం శ్రీను, దీలీప్, ఎస్.కె బాషా, ఎ.జె.రమేష్ ప్యాట్రన్స్ గా రాజబాబు, లంక శ్రీను, లక్ష్మణస్వామి,గడ్డం స్వామి సహా ఉపాధ్యకులు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుమెుత్తం 100మంది తో ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

# మంగపేటలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మిక తనిఖీలు





**ములకలపల్లి ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** ములకలపల్లి మండలం మంగపేటలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను, ఇతర ఆహార పదార్ధం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు.? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని,వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు, పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం, చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు, ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు ఇల్లెందులో సిపిఐ పార్టీ సంతాపం



**ఇల్లెందు టౌన్ ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య బుధవారం ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా ఇల్లందు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సారయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల గురించి పోరాడుతూ, అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. మణుగూరు ప్రాంతంలో ఉద్యమాలు చేసిన వ్యక్తి అని, పినపాక నియోజకవర్గంలో సిపిఐ పార్టీని మూడుసార్లు ఎమ్మెల్యే గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుటలో కీలకపాత్ర వహించారని అన్నారు. అయోధ్య మరణం పినపాక నియోజకవర్గంలో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో అయోధ్య పాత్ర చిరస్మరణీయం అని సిపిఐ నాయకులు కొనియాడారు. సంతాప సభలో పాల్గొని ప్రసంగించిన నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొబ్బిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కమటం చంద్రకళ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు యు హరీష్ తదితరులు అయోధ్యకు తమ సంతాపాన్ని, కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు

## ఇమామ్ మౌజన్‌ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు

### మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



**పాల్వంచ ఆగస్టు 6 నవభూమి ప్రతినిది:** రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జులై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హైదరాబాద్ లోని హజ్ హౌస్ లో గల వక్ఫ్ బోర్డు కార్యాలయంలో లేదా జిల్లాలలోని కలెక్టరేట్ లలోని వక్ఫ్ కార్యాలయాలలో అందజేయాలని అన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ జయంతి

**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** నేడు టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహరావు సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిచారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నారని, అట్టి తెలంగాణకు దశ దిశ సూచించిన దిక్సూచి లాంటి మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని వారి సేవలు చిరస్మరణీయమని, ప్రతి తెలంగాణ పౌరుడు గుర్తుంచుకోదగిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు రాజేష్ అంజిబాబు ప్రమోద్ శ్రీనివాస్ హరీష్ పాషాపదికారుఉద్యోగస్తులు పాల్గొన్నారు



# సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు అయోధ్య మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి సూర్యాపేటలో రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. గతవారం అశ్వారావుపేట లో జరిగిన సిపిఐ జిల్లా మహాసభలో మూడు గంటల సమయం ఆయనతో కలిసి గడిపిన సమయాన్ని గుర్తు చేసుకుంటూ నయీమ్ ఖురేషి కంట తడి పెట్టుకున్నారు. అయన ఆకస్మిక మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి మృతి చాలా బాధాకరమని సిపిఐ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొత్తగూడెం శేషగిరి భవన్లో వారి పార్థీదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎం. డి. షరీఫ్, జె ఐ హెచ్ కు చెందిన ఎం. డి. తాజుద్దీన్ మైనర్టీ నాయకులు ఆబిద్ హుసేన్, ఏ ఐ టీ యు సి నాయకులు బాబీ జానీ ఖాన్, మొహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఏరియా జిఎం షాలేం రాజు, గుర్తింపు సంఘం ఎఐటియుసి సహాయ కార్యదర్శి జక్కుల గట్టయ్య, ఐఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గట్టయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు సందర్భంగా ముందుగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 6 ఆగష్టు, 1934న మారుమూల గ్రామాన హనుమకొండ జిల్లా, అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారని వివరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి గారు,ఏరియా ఇంజినీర్ రాజు గారు, డిజిఎం పర్సనల్ మోహనరావు, ఐటీ మేనేజర్ శేషాశ్రీగారు,ఎఐటియుసి ఏరియా ట్రేడ్స్ మెన్ అధ్యక్షులు సాంబమూర్తి, ఏరియా జిఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య,ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్ , ఓంకార్, రాజేష్ తాతిదారులు పాల్గొన్నారు

# ఏబీవీపీ చందానగర్ కమిటీ నియామకం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 6:** భారతీయ విద్యార్థి పరిషత్ చందానగర్ టౌన్ కమిటీని ప్రకటించారు. బుధవారం చందానగర్ లో జరిగిన కార్యక్రమానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రిషి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

# ప్రగతిపథంలో ప్రభుత్వ పాఠశాలలు

**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి జిల్లా బ్యూరో:** కొత్తగూడెం మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు చక్కని పనితీరును కనబరుచుతూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయి. గత సంవత్సరం అక్టోబర్ నెలలో డాక్టర్ ప్రభుదయాల్ మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించిన అనంతరం మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు గమనించబడుతున్నాయి. ఉదాహరణకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నేతాజీ రామవరంలో గత సంవత్సరం విద్యార్థుల నమోదు 25 గా ఉండగా నేడు పూర్తి నమోదు 35 గా పెరిగింది. నేతాజీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. గత సంవత్సరం డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులు విష్ణుగౌడ్, సాత్విక్ ల చేరికతో పాఠశాల పనితీరు మరింతగా మెరుగుపడుతోంది. పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటు వివిధ పుస్తకాల అందుబాటు, పాఠశాలల ఆవరణమంతా సున్నం, రంగులతో అలంకరించడం, పాఠశాల పనితీరును ప్రభుత్వ పథకాల గూర్చి తెలిపే బోర్డును ప్రదర్శించడం, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తూ పాఠశాల ప్రగతిని వివరించడంతో క్రమంగా విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయి. నూతనంగా చేరిన ఇరువురు ఉపాధ్యాయులు పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాఠశాల రూపురేఖలు మారుతున్నాయి. పాఠశాల వెనుక ప్రహరీపై మర్రిచెట్టు చుట్టూ ఉన్న గృహస్థులకు, బాటసారులకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న విషయం తెలుసుకున్న ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి అడ్డుగా ఉన్న గోడను, పెరిగిన మర్రిచెట్టును తొలగించి నూతనంగా ప్రహరీ గోడను నిర్మించేలా చర్య గైకొనడంతో సంవత్సరాల పాటు ఇబ్బంది పడిన పాఠశాల ఇరుగుపొరుగువారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా చదును చేయించి క్రీడా మైదానంగా చేయనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల గతంలో కన్న భిన్నంగా పనిచేస్తుండడంతో తల్లిదండ్రులు క్రమంగా తమ పిల్లల్ని ఈ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. పాఠశాలలో గ్రంథాలయం ఒక హైలెట్ పిల్లల పుస్తకాలను ప్రదర్శించడంతో విద్యార్థులు ఎక్కువసేపు గ్రంథాలయంలో గడిపేందుకు ఇష్టపడుతున్నారు. కష్టపడుతూ కాదు ఇష్టపడుతూ చదవాలని అందుకు తగు రీతుల్లో ఏర్పాటు ఉండాలని ఎంఈఓ దయాల్ తెలిపారు









# తెలంగాణా జాతిపిత జయశంకర్ జయంతి వేడుకలు






**జూలురుపాడు,ఆగస్ట్ 06 (నవభూమి ప్రతినిధి)-** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు సిద్ధాంతకర్త, తొలి మలి దశల పోరాటంలో కీలక భూమిక పోషించి ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన తెలంగాణా జాతి పిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎం పి డి ఓ తాళ్లూరి రవి ఆచార్య జయ శంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాట పటిమ ను ప్రదర్శించి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్ననాన్ని సాకారం చేసిన గొప్ప ధీశాలి జయశంకర్ సార్ అని కొనియాడారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీనరసయ్య జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మలి దశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ జన హృదయాల్లో నిలిచిన ఆయన రాష్ట్ర సాధనకు కోసం చేసిన త్యాగం మరువలేనిది. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గొప్ప దార్శనికుడు తెలంగాణా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందారని కీర్తించారు.ఆయా కార్య క్రమాలలో ఎం పి ఓ తులసీ రాం,కార్యలయ సిబ్బంది,ఉపాద్యాయులు రామిశెట్టి శ్రీనివాస రావు, శాంత కుమారి, ఉమా, లలిత,సర్దార్ వల్లభాయ్ పటేల్ పాల్గొన్నారు.

# తెలంగాణ కోసమే జీవితం అంకితం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సాధనకై తన జీవితాన్నే ధారపోసిన మహానుభావుడు ఆచార్య జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబ కొనియాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల ఖాజాగూడలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సాయిబాబా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ప్రతిక్షణం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలియచేశారు.

## గార్లలో వైభవంగా ముత్యాలమ్మ బోనాలు



**గార్ల, నవభూమి, ఆగస్టు 6:** మండల కేంద్రమైన గార్ల లో గార్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముత్యాలమ్మ బోనాలు వైభవంగా జరిగాయి. మహిళలు సామూహికంగా ముస్తాబు చేసిన బోనాలతో రాగా మేళతాళాలు, నృత్యాలు చేస్తూ గార్ల లో ఉన్న ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ అమ్మ వారికి తమ బోనాలతో పాటు తమ మొక్కలను చెల్లించుకున్నారు. ముత్యాలమ్మ బోనాలను పురస్కరించుకొని ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గార్ల ఎస్ఐ రియాజ్ పాష ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ



**కొత్తగూడెం, ఆగస్ట్ 6,నవభూమి ప్రతినిధి:** టూ ఇంక్లైన్ ఏరియా నివాసి అయిన కోలపురి తులసి రామ్ రేటేర్డ్ సింగరేణి ఉద్యోగి ( 62) మంగళవారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కు ఇద్దరూ కుమార్తెలే. పెద్దకుమార్తె కొలపురి ప్రవళిక తండ్రి రుణం తీర్చుకోవడానికి సమాజంలో తలకొరివి పెట్టింది

## ప్రతి కూలీకి ప్రభుత్వం బీమా చెల్లించాలి - వ్యవసాయకార్మిక సంఘం



**కారేపల్లి, నవభూమి , ఆగస్టు6:** వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం సాయం అందటం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం కారేపల్లి పెద్దమ్మగడ్డలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎంతో కీలక పాత్ర పోషించే వ్యవసాయ కూలీల పట్ల పాలకులు వివక్షత చూపుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో కూలీలకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. కూలీలకు రూ. 12వేలు, ప్రతి మహిళకు రూ. 2500 పథకాలపై ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. ప్రమాదంలో గాయపడిన, మృతి చెందిన కూలీలకు పరిహారం రూ. 10లక్షలు ఇవ్వాలన్నారు. కూలీకు భీమా పైకాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న కూలి రెట్లు పెరగటం లేదన్నారు. కూలి రెట్లు పెంచండి అంటే నేరంగా భావిస్తున్నారన్నారు. కూలీ రెట్ల పెంపుకోసం ఐక్యంగా పోరాడాలన్నారు. అనంతరం కారేపల్లిలో వ్యవసాయకార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, తురక రాంబాబు, తాళ్లూరి చంద్రకళ, దిండు ఈశ్వరమ్మ, ఇదిగాని గోపమ్మ, గంగరబోయిన జానకమ్మ, తోకల పద్మ, మేకల రమేష్, తురక కోటయ్య, రవి, వెంకటమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పోరాట యోధుడు అయోధ్య మృతి

- సూర్యాపేట హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర, జిల్లా నేతలు
- అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి.అయోధ్య బుధవారం తెల్లవారుజామున సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాదులో వైద్యం చేయించుకొని గురువారం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళు తుండగా ప్రమాదానికి గురై అయన మృతిచెందారు, డ్రైవర్ రమేషుకు తీవ్ర గాయాలయ్యాయి. సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరిభవన్ కు పార్టీ శ్రేణుల సందర్శనార్థం తరలించారు. సిపిఐ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయపక్షాల నాయకులు అయోధ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కమ్యూనిస్టు నేతగా ప్రత్యేక స్తానం సంపాదించుకున్నాడని, జిల్లా రాజకీయాలను శాశించే స్థాయికి కమ్యూనిస్టు పార్టీని తీసుకెళ్లాడన్నారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీని నిలిబెట్టి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్గా, ప్రజాప్రతినిధిగా పనిచేసి ప్రజలకు యెనలేని సేవలందించారన్నారు. ప్రజా పోరాటాలకు, భూపోరాటాలకు అయోధ్య నాయకత్వం వహించారన్నారు. భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందని, అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం పట్టణ పురవీధులమీదుగా భారీ ఊరేగింపుతో విడ్కోలు పలికారు. నివాళిలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, యు.రాహుల్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వరరావు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, పద్మ, ధనలక్ష్మి, దార శ్రీను, అబిద్, పాల్గొన్నారు





# సాంస్కృతిక విప్లవ ప్రజాసేనాని గద్దర్

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఘన నివాళి



**టేకులపల్లి ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** జననాట్యమండలి వ్యవస్థాపకుడు, ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షాపరుడు, ప్రజాయుద్ధ నౌక అమరుడు గద్దర్ కు తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పక్షాన ఘనంగా నివాళులు అర్పించింది. రామటెంకి అశోక్ అధ్యక్షతన టేకులపల్లిలో జరిగిన ఈ సంస్మరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతెన సంజీవరావు మాట్లాడారు. అమరుడు గద్దర్ అన్న విప్లవోద్యమ ఉద్యమ మొదటి తరానికి చెందిన వ్యక్తిగా, ఆనాటి విప్లవోద్యమం జననాట్యమండలి (జేఎన్ఎం)ని గద్దర్ నాయకత్వంలో ఏర్పాటు చేసి, తన మిత్ర బృందమైన అమరులు దయన్న, డప్పు రమేష్, సంజీవ్ తదితరులతో జతకట్టి ఆట పాట మాట ద్వారా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు, మహారాష్ట్ర చత్తీస్గడ్, జార?ండ్, ఒరిస్సా తదితర అనేక ప్రాంతాలలో జననాట్యమండలి ద్వారా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల్ని చైతన్యవంతం చేసి విప్లవోద్యమాలవైపు చూసేలా చేశారు. కారంచేడు, చుండూరు తదితర ప్రాంతాలలో అగ్రవర్ణాల చేతిలో అత్యంత కిరాతకంగా హత్యగావించబడిన దళితుల పక్షాన పోరాడి నిలిచి, అనేక కళారూపాలు ప్రదర్శించి, అగ్రకుల భూస్వాముల గుండెల్లో వణుకు పుట్టించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అదేవిధంగా నాటి పీపుల్స్ వార్ పార్టీ-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చలలో గద్దర్ అన్న పాత్ర మరువలేనిది. తదనంతరం తొలి మలి దశ ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో గద్దర్ అన్న కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించారు. దీని వెలుగులోనే ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ కు మొదటి అధ్యక్షుడిగా బాధ్యతలను భుజానెత్తుకొని గోదావరి నది పరివాహక ప్రాంతాలైన ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు పాదయాత్ర విజయవంతంగా నిర్వహించి, తన ఆట పాట మాటల ద్వారా ఉద్యమాన్ని ఉద్రుతలూగించాడు. ఈ ప్రయాణంలో అమరుడు గద్దర్ అన్నపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కాల్పులు జరపగా, తను చనిపోయేంతవరకు తన శరీరంలో ఉన్న ఆ తూటా వల్లనే చివరకు అకాల మరణం చెందడం విషాదకరం. అమరుడు గద్దర్ అన్న ఎన్నో ఒడిదుడుకలను, ఎత్తుపల్లాలను అధిగమిస్తూ విప్లవోద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులను సంపాధించుకున్న అరుదైన వ్యక్తులలో గద్దర్ అన్న ఒకరుగా నిలుస్తారు. ప్రజా కళలు, ప్రజా పోరాటాలు, విప్లవోద్యమాలు ఉన్నంతకాలం గద్దర్ అన్న అమరుడిగా, చిరస్థాయిగా నిలిచే ఉంటారని మెంతెన సంజీవరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామటెంకి అశోక్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుగ్గారపు వీరభద్రం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్, టీపీఎఫ్ నాయకులు బానోత్ లక్పతి, బొమ్మెర లాలయ్య, పోతురాజు, కృష్ణ పాల్గొన్నారు.

## పడమట నర్సాపురం వద్ద లారీ-కారు ఢీకొని వ్యక్తి మృతి

**జూలురుపాడు, ఆగస్ట్ 06 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని పడమట నర్సాపురం వద్ద గల గిరిజన ఆశ్రమ పాఠశాల ఎదురుగా బుధవారం లారీ కారు ఢీ కొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. పలువురు గాయపడినట్లు సమాచారం. మృతుడు ఖమ్మం పట్టణంలో విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కొత్తగూడెంలో ఒక శుభకార్యానికి కుటుంబంతో సహా వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.సంఘటన ప్రాంతానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు

## స్వయం శిల్పి అయోధ్య: పోటు కళావతి నివాళి



**ఖమ్మం ఆగస్టు 6 నవభూమి:** తనకు తాను చెక్కుకున్న స్వయం శిల్పి సిపిఐ పార్టీ రాష్ట్ర నేత అయోధ్య అని ఆ పార్టీ అనుబంధ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి అన్నారు. రాజకీయ కుటుంబ నేపథ్యం లేకుండా, రాజకీయ వారసత్వం కూడా లేకుండా, ఎక్కడ రాజకీయ ఓనమాలు నేర్చుకున్నాడో ఆ మూలాలు మరవని మంచికి మరో పేరు అయోధ్య అని కళావతి కొనియాడారు. అయోధ్య కనుసన్నల్లో పదవులు చేపట్టిన నాయకులు ఎందరో ఉన్నారని, కానీ ఏనాడు ఆపదవులను అడ్డం పెట్టుకొని సంపాదించలేదని కళావతి పేర్కొన్నారు. ఎవరో పదవులు ఇస్తే నాయకుడిగా ఎదగలేదని, ఆయన చేసిన ప్రజాసేవ కార్యక్రమాలు, ప్రజల ఆపదని తన ఆపదగా భావించే నాయకుడు, నిగర్వి, చిన్న పెద్ద అనే తేడా లేకుండా పినపాక నియోజకవర్గ ప్రజల్ని తన సొంత వాళ్లుగా భావించే స్నేహ భావం ఆయన గుణం అని అన్నారు. ఎర్ర జెండా భావజాలాలు పునికి పుచ్చుకొని ప్రజలకు సేవ చేయాలన్నది అయోధ్య తపన అని అన్నారు. ఏ పదవి ఉన్నా లేకపోయినా ఆయన ప్రజాసేవకై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రజా బంధువు కమ్యూనిస్టు యోధుడు అయోధ్య అని, ఒకానొక సమయంలో బీసీ నేతగా ఉన్న అయోధ్య ని అణగ తొక్కాలని చూసిన ప్రతిసారి ఉవ్వెత్తున లేచి ఉద్యమాలు చేసిన నేత అయోధ్య అని, ఆయన ఇక లేరు అనేది అబద్ధం అయితే బాగుండని అనిపిస్తుందని అన్నారు.

## మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్యను పరామర్శించిన తుమ్మల యుగంధర్



**కామేపల్లి, నవభూమి, ఆగస్టు 6 :**కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్యను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బుధవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పింజర మడుగు మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య గాయపడిన విషయం ను తెలుసుకొని పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాల ని ఆకాంక్షించారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6-** తెలంగాణ రాష్ట్ర జాతిపిత, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు.

# అస్తమించిన ఎర్రజెండా రాజకీయ శిఖరం..!

- ఆయనే విప్లవ కెరటం, కమ్యూనిస్ట్ భీష్ముడు బోల్లోజు అయోధ్య
- పోరాటాల సారధి అండను కోల్పోయిన ఏజెన్సీ ప్రజలు
- శోక సంద్రంలో అభిమాన గణం





**మణుగూరు ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు ఎర్రజెండా నీడలో పయనించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికీ, ఆదర్శాలకూ, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. మచ్చలేని మహోన్నత నాయకుడు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా నిలిచి వెలిగారు. 78 ఏళ్ళ జీవనగమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవ సూరీడాయన, నేటి రాజకీయ చదరంగంలో పదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్ధ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టుగా జీవించి కమ్యూనిస్టు యోధుడిగా కామ్రేడ్ అయోధ్య నిలిచారు. తన రాజకీయ పయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలు గుర్రైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు. పేదల కోసం విశిష్ట పోరాటాలు నిర్వహించారు. నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ని బలోపేతం చేయటంలో కీలక పాత్ర పోషించారు. దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో పీడిత జననేతగా వెలుగొందారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన ముద్రతో ముక్కుసూటిగా అజాత శత్రువుగా, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడిగా పేరొందారు. అపార రాజకీయ అనుభవంతో పినపాక నియోజకవర్గంలో రాజకీయాలను శాసించారు. కమ్యూనిస్టు పార్టీలో ఆనాడు పాయం వెంకటేశ్వర్లు ని ఎమ్మెల్యే గా గెలిపించడంలోను, పార్టీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులని మట్టి కరిపించారు. కమ్యూనిస్టు రాజకీయాలలో భీష్మునిగా నిలిచారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా, క్రమ శిక్షణకు మారుపేరుగా ఎదిగారు. పేదలకు భూ పంపిణీ, అనేక ఉద్యమాల్లో ఆయన చురుగ్గా వ్యవహరించారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణంతో ఏజెన్సీ ప్రజలు పోరాటల సారధి అండను కోల్పోయారు. అయోధ్య మరణవార్తతో మణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, అభి మానులు, ప్రజా సంఘాలు, నా యకులు శోకసంద్రం లో మునిగారు. వివిధ పార్టీల నాయకులు సంతాపంప్రకటించారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా.. కమ్యూనిస్టు ఉద్యమ దివిటీగా నిలిచి, నింగికెగసిన, కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి కి అశ్రునివాళి. ప్రజా ఉద్యమ యోధుడికి సలామ్.. అందుకోండి మా నీరాజనం.. అనే నినాదాలతో హోరెత్తించిన అభిమానుల అశ్రునయనాలతో మారుమోగిపోయిన మణుగూరు పట్టణం









## రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల
# అమలు తీరుపై సీఎస్ అధ్యక్షతన మీట్

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 06 ::** రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై ఈ రోజు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో, రాష్ట్రంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ సంస్కరణల అమలు స్థితిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సంస్కరణలను అమలు చేయడంలో తెలంగాణ నిరంతరం అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా ఉందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, నియంత్రణ ప్రక్రియలను సరళీకృతం చేయడం ద్వారా మరింత మెరుగుదలకు గణనీయమైన అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ ప్రయత్నాలు చాలా కీలకమని ఆయన అన్నారు. సంస్కరణల ఎజెండాను విజయవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి తెలిపారు. వివిధ సంస్కరణల అమలుపై కేంద్ర ప్రభుత్వం సూచించిన గడువును ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారిణి, టాస్క్ ఫోర్స్ సభ్యురాలు శ్రీమతి సుకృతి లిఖి సులభతర వాణిజ్య విధానంలో భాగంగా అమలు జరుగుతున్న సంస్కరణలలో రాష్ట్ర పనితీరును ప్రశంసించారు, సంస్కరణల అమలు చేయడంలో తెలంగాణ చాలా బాగా పనిచేస్తోందని అన్నారు.

## విద్యార్థులకు అల్పాహార భోజనాల విషయాలలో

# ప్రిన్సిపాల్, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

■ **టిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**



**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల కళాశాల, పాఠశాలలు, ఈ ఎం ఆర్ ఎస్, డిగ్రీ, ఎస్ ఓ ఈ, సిఓఈ కళాశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ లు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్ల ప్రిన్సిపాల్ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లో విద్యార్థులకు సరఫరా చేసే ఆహారం విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, మన ఇన్స్టిట్యూషన్లలో చదివే గిరిజన విద్యార్థులు చాలా బీదవారని, తల్లిదండ్రులను వదిలేసి మిమ్మల్ని తల్లిదండ్రులుగా భావించి వారి భవిష్యత్తు అంతా మీ మీదనే వదిలేసి చదువుకుంటున్నారని అటువంటి విద్యార్థుల ఆహార పానీయాలు, ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే మీ ఆధీనంలో ఉన్న ఏఎన్ఎం తో చికిత్సలు చేయించి మూడు రోజులు దాటింది అంటే మాత్రం వెంటనే మీ దగ్గరలో ఉన్న పి హెచ్ సి కి తీసుకొని పోయి వైద్య పరీక్షలు చేయించాలని, ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పిల్లల ఆరోగ్య విషయంలో మరియు ఇన్స్టిట్యూషన్లలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు విషపూరితమైన కీటకాలు సంచరిస్తూ ఉంటాయని, అందుకు పరిసరాలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ప్రిన్సిపాల్ వార్డెన్ మరియు సిబ్బంది క్వార్టర్స్ లో ఉండే ఫ్యామిలీస్ పిల్లలందరూ కలిసి ఒక శ్రమదానం రూపంలో పనులు చేసుకుంటే పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంటాయని అన్నారు. ప్రత్యేకించి పిల్లలతో మాత్రం పనులు చేయించకూడదని అన్నారు. కొన్ని ఇన్స్టిట్యూషన్లలో సిబ్బంది ఆధిపత్యం కోసం ఇటువంటి పరిణామాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చిందని, ఎవరిని ఉపేక్షించమని పిల్లల చదువు విషయంలో మాత్రం అందరూ సమానంగా పనిచేయాలని అన్నారు. ఇన్స్టిట్యూషన్లో ఇటువంటి పరిణామాలు జరగడం వలన పిల్లల యొక్క చదువు సక్రమంగా జరగదని అన్నారు. ఏదైనా ఇన్స్టిట్యూషన్లో మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారం వడ్డించకపోతే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇనిస్టేషన్లో ప్రిన్సిపాల్ ప్రత్యేక బాధ్యత వహించాలని, వార్డెన్ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండి పిల్లలకు వడ్డించే ఆహారంలో అల్పాహారం నుంచి మొదలుకొని మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ వరకు ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున నియమించి పిల్లలకు వడ్డించే ఆహారాన్ని ముందుగా వారు తిన్న తర్వాత సర్టిఫై చేసిన 15 నిమిషాలకి పిల్లలకు పెట్టాలని, అయినా పిల్లలు అస్వస్థతకు గురి అయినట్టు నా దృష్టికి వస్తే సర్టిఫై చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు. ప్రతిరోజు వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి,వంట పాత్రలు,వంటగది, డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఏజెన్సీల ద్వారా సరఫరా చేసే కూరగాయలు మరియు జిసిసి ద్వారా సరఫరా చేసే బియ్యం పప్పులు, ఉప్పులు, పల్లి పట్టి నాణ్యతగా ఉన్నవి తీసుకోవాలని, నాసిరాంకంగా ఉన్నట్టు తెలిస్తే వెంటనే ఆర్సిఓకి తెలియజేయాలని అన్నారు. ఇనిస్టిషన్లో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే తప్పకుండా చేయిస్తామని, కొన్ని ఇన్స్టిట్యూషన్లలో మంచినీటి సమస్య మరియు కోతుల బెడద ఉన్నట్టు తెలిసిందని, గ్రామపంచాయతీ వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా చూస్తానని అన్నారు. ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ఉపాధ్యాయులు సిబ్బంది మరియు ఏఎన్ఎంతో సహా అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం ఆశ్రమ పాఠశాలల కంటే గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలు చాలా నిరాశ కలిగించాయని ఈ సంవత్సరం అలా జరగకుండా పదో తరగతి సబ్జెక్టులో వెనుకపడ్డ పిల్లలను ప్రత్యేకంగా తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నైట్ స్టడీస్ తప్పనిసరిగా జరగాలని, గత సంవత్సరం కెరీర్ గైడెన్స్ పై పిల్లలకు వివిధ శాఖల అధికారులతో అవగాహన కల్పించడం జరిగిందని, చాలావరకు పిల్లలు అవగాహన పెంచుకున్నారని, సంవత్సరం 8, 9, 10వ తరగతి పిల్లలకు నెలకి రెండవ శుక్రవారం మరియు నాలుగో శుక్రవారం తప్పనిసరిగా ఏదో ఒక శాఖ నుండి ఒక అధికారిని పిలిపించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం అరుణకుమారి మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐటీడీఏ ఆధ్వర్యంలో

# ఘనంగా ఆచార్య జయశంకర్ 91వ జయంతి

■ **పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**







**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ 91 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది,1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా మరియు హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ ,ఏ సి ఎం ఓ రమేష్ , ఏడి అగ్రికల్చర్/ఎస్ ఓ భాస్కరన్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు,జేడీఎం హరికృష్ణ,వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.